యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★ "Registered" VSP / 142 / 2018- 2020

RNI APTEL / 2006 / 17980

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

₹ : 5

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER
PUBLISHED FROM VISAKHAPATNAM

ఎడిటర్ : వై.కనకరాజు

Br Y Kanaka Raju : 7981542666 / 9346960601
Br Y L Raviraju : 9985656511 | Br Y Dhana Raju : 9866113513

CHRISTAVANAADU
Post Box No. : 2
AdarshNagar(Po)
Visakhapatnam - 530 040
Website : christavanaadu.weebly.com
christavanaadu@gmail.com | christavanadu@gmail.com
christavanaadu1@yahoo.co.in
facebook: christavanaadu

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

సంపుటి : 12 సంచిక : 22 2018 జూలై 1-15 పేజీలు : 8

సత్యవాక్య పోరాటంలో... 12వ, సంవత్సరం.




బడి నేడు 'మనబడి'లా లేదు... 'పెట్టుబడి'లా మారిపోయింది

- స్వామి పరిపూర్ణానంద



సమర్థతకు సమయస్పూర్తి తోడైతేనే మంచి ఫలితాలొస్తాయి

- డా.నిరీక్షణ కె. కంచర్ల, హైద్రాబాద్.



తెగిపోయేటప్పుడే దారం బలం తెలుస్తుంది... వెళ్లిపోయేటప్పుడే బంధం విలువ తెలుస్తుంది

- రావు రమేష్
'అత్తారింటికి దారేది' చిత్రంలో



## శ్రీమంతుడు

'శ్రీమంతుడు' ఇదీ లోకాన తరచుగా వినబడే పదం. ప్రపంచ వ్యాప్త శ్రీమంతుల జాబితాలో మన వాళ్లెందరు? అన్నది అన్ని దేశాల్లోనున్న ప్రజలకు చర్చనీయాంశమే! ప్రపంచంలో కొన్ని దేశాలే గొప్పగా భాసిల్లుతున్నాయి. అత్యధిక దేశాలు అట్టడుగు స్థాయిలోనే ఉన్నాయన్నది నిజం. మన దేశాల్లాంటివి అభివృద్ధి చెందుతున్న దేశాల కోవలోనే ఉన్నాయి. ఎన్నాళ్లైనా..మనది అభివృద్ధి చెందుతున్న దేశంగానే గుర్తించబడుట విడ్డూరం. మరి అభివృద్ధి చెందిందన్నది ఎప్పుడో ఎవరికెరుక? దేశాల పరిస్థితుల్లానే ప్రపంచ ప్రజల్లోను 'శ్రీమంతుల' జాబితాలో ఉన్న సంఖ్య అత్యల్పంగానే కనబడుతోంది. 2లో



'ఐక్యత' కోసం...

## ఆరాటాలా లేక పోరాటాలా?

తెలుగు రాష్ట్రాల్లో బోధకులను గురించి, వారు జరుపుతున్న కార్యక్రమాలను గురించి పాస్టర్లు, నాయకులు, తుదకు బోధకుల మధ్య కూడా రకరకాల చర్చలు సా...గుతున్నాయి.

(సెంటర్ స్ప్రెడ్‌లో)



సువార్త పరిచర్య నిమిత్తం

## బిషప్ ఎం.మోహనరావు దంపతుల విదేశీ పర్యటన!

'క్రైస్ట్స్ కేర్ ఎన్ క్యూర్ మినిస్ట్రీస్' అధినేత బిషప్ ఎం.మోహనరావు దంపతులు సేవ నిమిత్తం అమెరికా తదితర దేశాలు పర్యటిస్తున్నారు. వారి పర్యటన దిగ్విజయంగా జరగాలని ప్రార్థిస్తున్నాం.

- సేవకులు & విశ్వాసులు, విశాఖపట్నం.



DOWNLOAD FREE !
'CHRISTAVANAADU'
App @ PlayStore

## పాఠకులకు, ప్రకటనకర్తలకు ఓ విన్నపం!

యేసుక్రీస్తు కృపవల్ల తండ్రియైన దేవుని దయతో పరిశుద్ధాత్ముని అన్యోన్య సహవాసం మాకు తోడై 'క్రైస్తవనాడు' పేపరు 12వ, సం॥ దిగ్విజయంగా పూర్తిచేసుకుని 13వ, సం॥లో ప్రవేశిస్తోందని సంతోషంగా తెలియజేస్తున్నాం. అందువల్ల వచ్చేనెల ఆగష్టు 16-31 'క్రైస్తవనాడు' పేపరును ప్రత్యేకంగా రూపుదిద్దుతున్నాం. తండ్రియైన దేవునితోను ఆయన కుమారుడైన యేసుక్రీస్తుతోను మాకున్న సహవాసం అనేక మర్మగర్భ వివరణలు రాయిస్తుంది.. రాయిస్తూనే ఉంటుంది. అందెన్నో క్రైస్తవలోకానికి తెలియని సంగతులే.. అబ్బుర పరచేవే! వాటిని చదివిన, విన్న ప్రముఖులు సహితం ఇన్నాళ్లూ ఆ యా సంగతులు మాకెందుకు తెలియలేదన్నట్లు భావించినవేనన్నది మేం వింటున్నప్పుడల్లా దేవునికి స్తోత్రము చెల్లిస్తూనే ఉంటాము.

### ఆ ప్రత్యేక సంచికలో మీ వివరాలు..!

మీ పరిచర్యలైనా, 'క్రైస్తవనాడు' పేపరును అభినందిస్తూ మీరు పంపే అభినందనలైనా, శుభాకాంక్షలైనా మీరు మాకు తెలిపితే వాటిని ప్రచురించగలం. ఇంకెందుకాలస్యం! రండి, మీ వివరాలు మెయిల్ / వాట్సప్‌లోను పంపొచ్చు. పంపి ఆ సంగతి తెలపింది చాలు. అనేక మర్మగర్భ వివరణలను పాఠకులకు చేరవేసే ఏకైక పేపరు లక్షలాది మందికి పరిచయమైన పేపరు 'క్రైస్తవనాడు' అన్న సాక్ష్యం పొంది ఘనంగా నడుస్తున్న 'క్రైస్తవనాడు'లో మీ వివరాలు అనేకులు చూడగలరు.

- బ్రదర్ వై.కనకరాజు

## 'జనసేన'లోకి.. జననాయకుడు ఆలీవర్ రాయి!





ఆలీవర్ రాయి! కొన్నాళ్లనుంచి క్రైస్తవలోకానికి తమ హక్కులేంటి? వాటిని సాధించుటెలా? అన్నది తెలుపుట ద్వారా పరిచయమైన పేరు. ఆంధ్రప్రదేశ్ నడిబొడ్డు విజయవాడలో క్రైస్తవుల మహా సమ్మేళనం సభ నిర్వహించి వార్తల్లో నిలిచారు. అన్ని జిల్లాల్లోని ప్రముఖ క్రైస్తవ నాయకుల్ని ఒకే వేదికపై కనిపింపజేసారు. తద్వారా ఎవరీ ఆలివర్ రాయి అని క్రైస్తవుల్లో చర్చలకు తెరతీసారు.. ఆలోచింపజేసారు. విశాఖపట్నం భీమిలి ప్రాంత వాసి అయినా రాష్ట్రవ్యాప్త సంచలనాలకు నాంది పలికారు. ఇప్పటి వరకు క్రైస్తవంలో మేమే గుర్తింపున్నవాళ్లం అనుకునే వారెందర్నో తన దూకుడుతో.. విషయ పరిజ్ఞానంతో ఆయనతో కలిస్తే బాగుండు అనుకునేట్లుజేసారు. ఇలా అనేక సంచలనాలకు కారణమైన ఆలీవర్ రాయి రాజకీయాల్లోను గత కొన్నేండ్లగా క్రీయాశీలకంగానే ఉన్నారు. అటు వైయస్సార్ సిపి, ఇటు తెలుగుదేశం పార్టీలతో కలసి పనిచేసిన అనుభవమున్నవారు ఆలీవర్ రాయి. ఆ యా పార్టీల్లో తాను అనుకున్నది సంపూర్తి చేయగలనన్న నమ్మకం ఆయనకు కలగలేదుంటారు ఆయన్నెరిగినవారు. అందుకే ఆయనిప్పుడు పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారని వారు చెబుతున్నారు. తద్వారా అన్నివర్గాల వారికి ఉపయోగపడగలనన్న నమ్మకం ఆయనకు పుష్కలంగా కలిగిందంటున్నారు అభిమానులు. జనసేన పార్టీపై ఆయనకు అంతనమ్మకం కలగడానికి అనేక కారణాలున్నాయంటున్నారు కార్యకర్తలు.. స్నేహితులు. ఆ యా కారణాలేంటన్నది ఆయన మాటల్లోనే 'క్రైస్తవనాడు' పాఠకులకు త్వరలో అందించేందుకు ప్రయత్నిస్తాం.




గత 30 ఏండ్ల నుంచి భీమిలి పరిసర ప్రాంతాల్లో అనేక రకాల సేవాకార్యక్రమాలు చేస్తున్న కుటుంబంగా ఆలీవర్ రాయి కుటుంబానికో పేరుంది. ( మిగతా సెంటర్ స్ప్రెడ్‌లో )

## పరిచర్యలు పునఃప్రారంభం!



బ్రదర్ వై.రామ్మోహన రావు (విశాఖ) తమ పరిచర్యల్ని ఈసారి 'లివింగ్‌స్టోన్ మినిస్ట్రీస్' తరపున పునఃప్రారంభించారు.

వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు'లో

## క్రీస్తునెరుగమునుపు.. ఆయనో హంతకుడు. యాసిడ్ దాడి చేసాడు. విశాఖ వార్తల్లో నిలిచాడు. మరి క్రీస్తునెరిగిన తర్వాతో..?!




ఆగస్టు ప్రత్యేక సంచికలో!

# టీవీల్లోనూ, బహిరంగ సభల్లోనూ బోధిస్తున్న వారికో మాట!

టీవీల్లో, బహిరంగ సభల్లో, తుదకు సంఘాల్లోనూ తప్పుడు బోధలు, ఇష్టానుసార బోధలతో క్రైస్తవులను గలిబిలి చేస్తున్నవారెవరిని విడిచిపెట్టం. పరిశుద్ధ గ్రంథంలో వ్రాయబడిన వాటి ప్రకారం వారి బోధలను ఖండిస్తున్నాం.. నిజమేంటో తెలియజేస్తున్నాం. ఇది మాకు నిరంతర ప్రక్రియ. వాటినిబట్టీ ఆలోచించడం, గ్రహించడం, మార్పు చూపడం విశ్వాసుల్లోనే ఉంది. టి.వి.ల్లో కనబడే అనేకమంది బోధించేవాటిని గ్రుడ్డిగా నమ్మే అమాయకులైనవారున్నారు. ఆ యా బోధల మాయలోపడి తమ కష్టార్జితాన్ని వారికిస్తున్నవారున్నారు. అవి అనేకచోట్ల ఆ బోధకులకు ఆస్తులుగా మారుతున్నాయేగాని ప్రభువు పరిచర్యకు ఉపయోగపడక దుర్వినియోగం అవుతున్న సంఘటనలు చూస్తున్నాం.. వింటున్నాం. ఈ జాడ్యం బహిరంగ సభల్లో బోధిస్తున్న అనేకుల్లోనూ కన్పడుతుంది. వారినీ విడిచిపెట్టం. తప్పుడు బోధలు నరకానికి మార్గాలని పరిశుద్ధ గ్రంథం చెబుతుంది. ఆ నరకాగ్ని నుండి కొందరినైనా రక్షించాలన్న మా తాపత్రయమే ఇది. రాష్ట్రవ్యాప్తంగానున్న అనేకమంది వాక్యాసక్తిపరుల ఆవేదన కూడాను.

*- బ్రదర్ వై. కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.*



# శ్రీమంతుడు

(మొదటిపేజీ తరువాయి) అందుక్కారణం.. ఆలోచనలను అమలుపరచే తెలివి, తెగింపు లేనితనమంటారు పెద్దలు. ధన సంపాదన మొదలైనప్పట్నుంచి మనిషిలో మొదలౌతుంది నేనేవిధంగానైనా అందరికంటే గొప్పోన్ని కావాలన్న ఆపేక్ష. తుదకు కొందర్లో అది స్వార్థంగాను మారుతుంది. ధనాపేక్షతో కొట్టుమిట్టాడే వారందరిలో – నేనే ప్రపంచాన గొప్పోన్ని కావాలన్న దుగ్ధ కనబడుతుంది. తుదకది అతనిలోనున్న అనేక సక్రమ విషయాలను సహితం జయించేస్తుంది. ఎవరైనా ఓటమి పాలయ్యేది ఇక్కడ్నుంచే అంటారు అనుభవజ్ఞులు. మనిషి ఓటమి పాలయ్యేది ఇక్కడే. అక్కడ్నుంచి విపరీత కోర్కెలతో ఆధిపత్యానికై వెంపర్లాట. అందుకై నిరంతర పోరాటం... తుదకు?! అంతా శూన్యం!!!

శ్రీమంతులగుటను ఎవరూ తప్పుపట్టరు. అక్రమాలతో శ్రీమంతులుగా మారితేనే తప్పు. ఏ శ్రీమంతులైనా ఎన్నాళ్లో తమ స్థానాన్ని నిలుపుకోలేరు. అలా నిరంతరం 'శ్రీమంతుడు' అన్పించుకోదగిని వారు దేవుడే! ఇది దేవున్నెరిగినవారిస్తున్న సాక్ష్యం. దేవుని మించిన శ్రీమంతుడెవరు? ఆలోచించాలి! పుట్టిన తర్వాత తమవారికి అక్కరగలవేవో ఇవ్వగలరిక్కడి శ్రీమంతులు. కాని, మనం భూమిపైకి రాకముందే దాన్ని సకల ఐశ్వర్యాలతో 'సిద్ధపరచి' 'స్థిరపరచి' మనల్ని ఇక్కడికి పంపుతున్న దేవుని కంటే 'శ్రీమంతుడు' మరెవరూ ఉండరు. ఆయన స్థానాన్ని వేరొకరు ఆక్రమించలేరు. ఆయన్ని అధిగమించలేరు. ఆ స్థానం ఎప్పటికీ పదిలం.

శ్రీమంతుడైన దేవుడు మనకు 'తండ్రి' అని లోకానికి చెప్పింది యేసుక్రీస్తు. దేవుని గురించి, ఆయన ప్రేమను గురించి లోకానికి వెల్లడి చేసింది.. 'తన శరీరంలో' ఆ ప్రేమను 'సంపూర్ణంగా' చూపింది యేసుక్రీస్తే తప్ప మరెవరూ లేరన్నది చరిత్ర సాక్ష్యం.. నిరాక్షేపణీయం! యేసుక్రీస్తు దేవుని కుమారుడు. ప్రతి మనిషి భూమిపై తనవలే అనగా దేవునిలా జీవించొచ్చు అన్నది లోకానికి చూపిన మార్గదర్శి యేసుక్రీస్తు. తనతోబాటు సమస్త లోకులూ దేవుని పిల్లలే కాబట్టి వారందరూ అలానే జీవించుట దేవుని కోరికన్నది యేసు బోధల్లో సుస్పష్టం. అలా జీవించుట కష్టం అనుకుంటామేమో? అదేమంత కష్టమైనది కాదన్నది నిరూపించడానికే దేవుని కుమారుడైనా మనవలే ఓ సామాన్య మానవునిగా యేసుక్రీస్తు భూమిపై నడయాడారు. నాడున్న ఆయన శిష్యులూ అలానే జీవించారు. ప్రపంచానికి ఓ మాదిరి ఉంచి పోయారు. తమకున్నదేదీ తమది కాదనుకున్నారు. 'అక్కరగల వారందరికీ అది చెందాలనుకున్నారు. యేసు దగ్గర వారదే చూశారు.. నేర్చుకున్నారు.. ఆచరించారు.. మిగతా లోకానికి కనబర్చారు. అందుక్కారణం – వారు శ్రీమంతుడైన దేవునికి పిల్లలు.

శ్రీమంతుడైన దేవుడు మనకోసమే భూమిపై అన్నీ చేశారు. సృష్టిలో కనిపించే కనిపించనివన్నీ మనం భూమిపై సంతోషంగా ఉండేందుకే ఏర్పాటు చేయబడ్డాయి. అన్నీ మనకిచ్చిన దేవుడే 'శ్రీమంతుడు'. లోకాన అందరూ దేవునిలా జీవనం సాగించాలని కాంక్షిస్తూ జీవించి చూపిన యేసుక్రీస్తు 'శ్రీమంతుడు'. ఆయన్ని మాదిరిగా తీసుకుని తమకివ్వబడినవేగాక తమకున్నవన్నీ 'అక్కరగల వారందరికీ వారి వారి అక్కరల చొప్పున పంచిపెట్టి లోకానికి దైవత్వాన్ని తమలో చూపిన నాటి యేసు శిష్యులు 'శ్రీమంతులు'. **దైవాపేక్ష ముందు ధనాపేక్ష ఎలా చచ్చిపోతుందో అన్నదానికి రుజువే యేసుశిష్యుల జీవన విధానం.. చరిత్ర దానికి సాక్ష్యం.** నేడున్న మన జీవన విధానమెట్లుంది? ఆలోచించుకుందాం! లోటుపాట్లుంటే సరిచేసుకుందాం!! శ్రీమంతులంటే అందరి అభ్యున్నతి కోరేవారు అని చెప్పే పెద్దలమాట నేటి దినాల్లో ఎంతో బలంగా పనిచేయాల్సిన అవసరముంది. అపుడే మానసికంగా.. శారీరకంగా మనందరం శ్రీమంతులమవగలం.. తద్వారా శ్రీమంతుడైన దేవునికి వారసులవగలం! ఆ వారసత్వంలో జీవించిన యేసు, ఆయన శిష్యులు, వారిలా జీవించిన మరెనేకులు మనకు మాదిరి ఉంచిపోయారు. అదే మాదిరి మనం కొనసాగిస్తే మన తర్వాతి తరం వారికి ఆ మాదిరినే ఉంచిపోగలం. అలా జీవనం సాగించిన ప్రతివారూ శ్రీమంతుడైన దేవునికి పిల్లలే.. శ్రీమంతులే!

క్రైస్తవనాడు పేర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.

## ఇద్దరు లేక ముగ్గురు!

నా చిన్నప్పుడు ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు చాలన్నది ఎక్కువగా వినేవారం, సినిమాల్లోనూ, వీధుల్లోనూ దాని తాలూక ప్రకటనలు చూసేవారం. ఇప్పుడేమో సేవకులకు ఇద్దరు లేక ముగ్గురు పెళ్లాలని వింటున్నాం. ఇది కడు ధౌర్భాగ్యమంటున్నారు దేవుని వాక్యాన్ని తమ జీవనంలో చూపేవారు

**- బ్రదర్ వై.కనకరాజు**
**హోలీ బైబ్లిసిస్ట్**




TV ద్వారా వాక్యపరిచర్య
**వాక్యాన్వేషణ**
ప్రపంచమంత ఉన్న క్రైస్తవులను ఆదరించుచున్న ఏకైక TV ప్రోగ్రామ్

ప్రసంగరత్న దైవదాసులు
రైట్. రెవ. డా॥ పోల్సపల్లి శామ్‌కుమార్ గారు
దైవదీవెన ఆడియో, వాక్యానేషణ, వీడియో వర్తమానికులు.


ప్రతి రోజు

| | | | |
|---|---|---|---|
| ఆదివారం | ఉ॥ 7.00 గం॥లకు | ప్రార్థన TV లో (VSP) |
| ఆదివారం | రా॥ 7.00 గం॥లకు | ప్రేమసాక్షి TV లో |
| సోమవారం | రా॥ 7.30 గం॥లకు | గాస్పల్ TV లో |
| మంగళవారం | ఉ॥ 7.00 గం॥లకు | హెవెన్ TV లో |
| బుధవారం | ఉ॥ 9.00 గం॥లకు | శుభవార్త TV లో |
| గురువారం | మ॥ 12.00 గం॥లకు | ఆరాధన TV లో |
| శుక్రవారం | ఉ॥ 9.00 గం॥లకు | ప్రార్థన TV లో (VZD) |
| శనివారం | ఉ॥ 9.00 గం॥లకు | బర్‌జోనా TV లో |

వీక్షించండి... దైవ జ్ఞానం పొందండి

SAM KUMAR INTERNATIONAL MISSION
✆ 9666444222 www.aptu.org.in


# విశ్వాసికి సాత్వికతే ఆభరణం



రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

దక్షిణాఫ్రికా విమానంలో ఒక తెల్లజాతి మహిళ తన సీటు ఒక నల్ల జాతీయుని పక్కన రావడం సహించలేక, జాతివివక్షతతో తన సీటును వెంటనే మరోచోటికి మార్చాలంటూ పెద్దగా గొడవ పెట్టసాగింది. విమానంలో సీట్లు ఖాళీగా లేవంటూ ఎయిర్ హోస్టెస్ ఎంతగా నచ్చచెప్పినా వినకుండా ఆమె మూర్ఖంగా వాదించసాగింది. అవసరమైతే బిజినెస్ క్లాస్‌లోకైనా తనను మార్చాలని, తాను మాత్రం ఎట్టి పరిస్థితిల్లోనూ ఆ నల్లజాతీయుని ప్రక్కన కూర్చునే ప్రసక్తిలేదని పట్టుబట్టింది. అందుకు పైలట్ అనుమతి కావాలంటూ ఎయిర్ హోస్టెస్ వెళ్ళిపోయింది. ఆ నల్లజాతీయుడేమో అవమానభారంతో తలవంచుకొని కూర్చున్నాడు. కాసేపటికి హోస్టెస్ తిరిగొచ్చి చల్లటి కబురు చెప్పింది. 'పైలెట్ గారు సానుభూతితో మీ సమస్యను అర్థం చేసుకున్నారు. మీ సీటు బిజినెస్ క్లాస్‌లోకి మార్చమన్నారు. నాతో రండి' అంది. ఆమె సంతోషంగా లేవబోతుండగా హోస్టెస్ సున్నితంగా ఆమెను నివారించి 'నేనీ మాటలు మీ పక్కన ఉన్న వ్యక్తినుద్దేశించి అంటున్నాను. పైలట్ గారు మార్చమన్నది ఆ నల్లజాతీయుని సీటును' అంది. తెల్లజాతీయురాలి మొహం నల్లగా మాడిపోగా, విమానం మాత్రం చప్పట్లతో మారుమోగిపోయింది. ఆ నల్లజాతీయుడు దర్జాగా వెళ్లి బిజినెస్ క్లాసులో కూర్చున్నాడు.

యేసు ప్రభువు వారి కృపా సామ్రాజ్యంలో కూడా సరిగ్గా ఇదే జరిగింది. ఈ లోకంలో 'మెస్సీయా' (రక్షకుడు)గా అవతరించిన యేసు ప్రభువును ఆయన సొంత ప్రజలు, మహాజ్ఞానులు, దేవుని ప్రజలుగా పిలువబడుతున్న వారూ అయిన యూదులు దురహంకారంతో తృణీకరిస్తే, దేవుడు తన రాజ్య ప్రవేశ ద్వారాలను సర్వమానవాళి కోసం తెరిచాడు. (రోమా 11:13–24). జ్ఞానులు, వివేకం గలవారిని ఆయన పక్కన పెట్టి పాపులు, పామరులు, అణగారిన వారికి తన కృపను విస్తరింపజేశాడు (లూకా 10:21). అందుకే ఆయన అహంకారులను ఎదిరించి దీనులకు కృపననుగ్రహించే దేవుడు అని బైబిలు చెబుతోంది. దీనత్వం, సాత్వికత్వం, దయాళుత్వం పునాదులుగా నిర్మితమయ్యే దేవుని రాజ్యంలో దౌర్జన్యానికి, దురహంకారానికి తావులేదు. మనిషిని నిశ్శబ్దంగా కబళించే మహమ్మారి అహంకారం. అందుకే అహంకారులంతా అభద్రతా భావనతో, ఒంటరితనంతో బతుకుతారు. తమ నీడను చూసి తామే భయపడుతూంటారు.

అయితే సాత్వికత్వమే విశ్వాసికి ఆభరణం. మదర్ థెరిస్సా సాత్వికత్వానికి ప్రతీక. ఆపన్నులు, బాధితులు, శోకపీడితులే తన లోకంగా బహు సాదాసీదాగా బతికిన థెరిస్సా ఎన్నడూ ఇరవై నిమిషాలు కూడా ప్రసంగించి ఎరుగదు. అయితే ఆమె జీవితమే ఒక మహాద్భుత ప్రసంగంగా సాగింది. కోల్‌కతాలో ఆమె మరణించినపుడు ఆమె భౌతికకాయం వద్ద వేలాదిమంది దేశవిదేశీ ప్రముఖులు, ముఖ్యంగా పలు ప్రపంచ దేశాల అధినేతలు, వారి ప్రతినిధులు తలవంచి నిలబడిన దృశ్యం... 'సాత్వికులు ధన్యులు, వారు భూలోకాన్ని స్వతంత్రించుకుంటారు' అన్న యేసుప్రబోధం ఎంత సత్యమైనదో రుజువు చేసింది. ఎందుకంటే ఆ మాటలు యేసుప్రభువు నోటినుండి వెలువడినా నిజానికి అవి ఆయన జీవితంలో నుండి ఉద్భవించాయి.

అనామక స్థితి నుండి అత్యున్నత స్థితికి దేవుడు హెచ్చిస్తే అది మర్చిపోయి దురహంకారంతో పెచ్చరిల్లే వారి అంతం ఎప్పుడూ వినాశనమే! కట్టుబట్టలతో, పాత ఇనుప పెట్టెతో, కాళ్లకు హవాయి చెప్పులతో, పదో తరగతి అతి కష్టంగా పాసైన అత్తెసరు పాండిత్యంతో, అర్థాకలితో పట్నం వచ్చి, దేవుని కృపతో పదిమంది సాయంతో తెల్లబడి ఒక స్థాయికి చేరుకున్నాక నన్ను మించినవాడు లేడంటూ విర్రవీగే వారి వల్ల దేవుని రాజ్య నిర్మాణం జరుగుతుందా? బైబిలులో, చరిత్రలోనైతే ఇంతవరకూ జరగలేదు. అయితే సాత్వికులే దేవుని సాధనాలు.

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



బ్రదర్ వై కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.

## హృదయస్థానం

**హృ**దయస్థానం క్రీస్తుదవాలి. అంతకు మించి ఎవర్ని నింపుకున్నా.. నింపుకొంటున్నా... దేవునిలో భ్రష్టులగుట ఖాయం. ఇది పరిశుద్ధ గ్రంథం చెప్పిన నిజం. ఎవరైనా అనుకోవచ్చు.. తమ హృదయంలో స్థానం క్రీస్తుదేనని! కాని, ఓ సారి పరీక్షించి సరిచూసుకోవాలి. క్రీస్తుకు హృదయంలో స్థానం లేదనిపిస్తే కనీసం ఇప్పటినుండైనా మారాలి. హృదయం నిండిన దానిని బట్టి నోరు మాట్లాడునని ప్రభువంటే దానర్థం – మన హృదయాల్లో దేవుని వాక్యం నింపుకుంటామని. అలా నింపుకుంటే ఆ వాక్యాన్నే మాట్లాడతామని. తద్వారా దైవాశీర్వాదాలు మెండుగా పొందుతామని. అంతేగాని కొన్ని తప్పుడు మాటలను మాట్లాడిన ఇతరుల్ని చూసి హృదయం నిండిన దాన్ని బట్టి నోరు మాట్లాడుతుందని వారిని చులకన చేయుటకు కాదని గుర్తెరగాలి. హృదయస్థానం క్రీస్తుదైతే.. మన బ్రతుకులు దినదినం ప్రవర్ధమానమౌతాయి. సంవత్సర సంవత్సరానికి వర్ధిల్లుతాయి. సమాజంలో ఓ మంచి గుర్తింపునిస్తాయి. 'లోకంలో' చిన్న వారమైనప్పటికి 'మహిమ' గలవారంగా గుర్తించబడతాము. **'కాసు'తో చేయ శఖ్యము కాని కార్యాలను 'యేసు' శక్తితో చేయగలం.** మనకు కలిగే ప్రతీమేలును బట్టి యేసుక్రీస్తు పేరట తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తుంటాం. అలాగే మనకు సహాయం చేయువారికీ కృతజ్ఞతలు చెప్పగలం. ఆ సహాయం చిన్నదైనా లేక పెద్దదైనా! శ్రమలున్నా, లేకున్నా, దు:ఖంలోనున్నా, సంతోషంగానున్నా దాన్ని దేవునికే ఆపాదిస్తాం. ప్రతి విషయంలోనూ 'ముందుగా' ఆయన్నే తలస్తూ కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తుంటాం. దినదినం, సంవత్సర సంవత్సరానికి మన 'అభివృద్ధి' లోకస్తులకు తేటతెల్లంగా కన్పింపజేయగలం. ప్రేమయైన దేవుని కలిగి అందరినీ ఒకే విధంగా ప్రేమించగలం. లోకంలో పొందినదేదైనా అది పరిచర్య చేయువారందరికీ 'అక్కర' కొలదీ ఇవ్వాల్సినవారమని గుర్తెరుగుతాం. తద్వారా అందర్నీ సమానంగా చూగడలం. ఎరిగిన దాన్ని ఆచరణలో పెట్టి... క్రీస్తు నెరుగని ఇతరులకు క్రైస్తవుల జీవితాలు ఇంత గొప్పవా అని ఆలోచించేట్లు చేయగలుగుతాం. రేపటి గురించి ఆలోచించక క్రీస్తు కొరకు నేడేం చేయగలమని ఆలోచిస్తాం. ఇవి పరిశుద్ధ గ్రంథం చెప్పిన సత్యాల్లో కొన్ని. ఇప్పటివరకు చదవబడిన ప్రాముఖ్య సంగతులను కలిగి ఉంటేనే హృదయంలో క్రీస్తు ఉన్నట్లు. ఇప్పుడు చెప్పండి హృదయస్థానమెవరిదో?!

**(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)**

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** **అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్**

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!


రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

## దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



**భూ**మ్మీద ఉన్న ప్రతి మనిషి తాను పుట్టిన తరువాత ఎదిగే క్రమంలో అనేక మార్పులకు లోనౌతున్నారని మనకు తెలుసు. అనగా.... ప్రతి మనిషికి రాత్రి 10 గంటలు దాటితే సాధారణంగా కళ్లు మూతలుపడుతుంటాయి. అలాగే తెల్లవారితే ఎవరూ లేపకపోయిన మనకు మెలకువ వచ్చేస్తుంది. అలాగే మనం యౌవ్వనంలోకి అడుగిడుచుండగా శరీరం అనేక మార్పులకు లోనగుట చూడగలరు. అలాగే వయస్సు పెరుగుతున్నకొలది వృద్ధాప్యం అనేది ప్రారంభమౌతుంది. తరువాత మరణంతో ఈ లోకంలో మన జీవనయాత్ర ముగుస్తుంది. ఇది ఆలోచించు అందరికి అవగాహన అవుతుంది. అనేకులు ఆలోచించని సంగతులను గురించి మనల్ని ఆలోచింపజేస్తున్న గ్రంథం పరిశుద్ధ గ్రంథమన్నది మనకు తెలుసు. మన ఆలోచనలవల్ల ఉత్పన్నమైయ్యే ప్రశ్నలలో కొన్ని... జీవిస్తున్న కాలంలో శరీరంలో ఇన్ని మార్పులు ఎందుకువస్తున్నాయి? అలా రావటానికి గల కారణం ఏంటి? అంతెందుకు పుట్టినప్పుడు మన రూపం ఒకలా, పెరుగుతున్న కొలదీ మన రూపం మరోలా మారుతుండుట చూస్తుంటాం. పుట్టినప్పుడు ఉన్న రూపం యౌవ్వనంలో ఉండదు. యౌవ్వనంలో ఉన్న రూపం వృద్ధాప్యంలో ఉండదు. దానిక్కారణమేంటి? మనం ఒకసారి ఆలోచించగలిగితే మన శరీరంలో కాలం అనేది ఒక యంత్రంలా పనిచేస్తుందని, కాలగమనం మనలను శాసిస్తుందని అర్థమౌతుంది. అందుకే కాలం చాలా విలువైనదని అంటుంటారు. పగటిపూట ఉన్నట్లు రాత్రులు ఉండలేము, రాత్రులు ఉన్నట్లు రేపు ఉండలేము. ఏ రోజుకారోజు కొత్త జీవితం. నిన్న జీవితాన్ని వెనుకకు తేలేము. రేపటి జీవితాన్ని ఊహించలేము. ఇది జగమెరిగిన సత్యం. దీన్ని ఎవరూ కాదనలేరు. జీవితాల్లోనే కాదుగాని యావత్తు ప్రకృతి చక్రం కూడా కాలం మీదే ఆధారపడి ఉంది. ఎందుకంటే కాలం అనేది దేవునిది. కాబట్టే పరిశుద్ధ గ్రంథం ఇలా చెబుతుంది...

**కాలములను సమయములను తండ్రి తన స్వాధీనమందుంచుకొని యున్నాడు.★**

చదివారు కదా దేవుని మాట. కాలాలు సమయాలు ఆయన స్వాధీనములో ఉన్నాయి. అందుకే ఏ కాలంలో జరిగేవి ఆ కాలంలో జరుగుతున్నాయి. సూర్యునికి నిర్దేశించిన సమయానికి వస్తాడు, వెళ్తాడు. సూర్యుడు రాకపోతే మనకు వెలుగు అన్నదే ఉండదని పరిశుద్ధ గ్రంథం చెబుతుంది, దీన్ని శాస్త్రవేత్తలు కూడా ఒప్పుకుంటున్నారు. తద్వారా అందరూ నమ్ముతున్నారు.

**భూమిమీద వెలుగిచ్చుటకు 'అవి' (సూర్యచంద్ర నక్షత్రాలు) ఆకాశ విశాలమందు జ్యోతులైయుండు గాకనియు పలికెను. ★**

కేవలం భూమ్మీద వెలుగిచ్చుటకు మాత్రమే సూర్యున్ని సృజించినట్లు దేవుడు వ్రాయించారు. దీన్ని బట్టైనా దేవుడు కాలాలను సమయాలను ఆయన స్వాధీనంలో ఉంచుకున్నారని తేటతెల్లమౌతుంది. కాబట్టే సూర్యుడు తన సమయానికి వస్తున్నాడు. దేవుడు ఏర్పరిచిన కట్టడను సూర్యుడే కాదుగాని ప్రకృతిలో ఉన్న ప్రతి వస్తువు దాటడం లేదు. మరి దేవుడు కాలాలను బట్టే మనుష్య శరీరంలో మార్పులను పెట్టారు. అంటే పుట్టిన ప్రతి మనిషి (దేవున్ని నమ్మిన వారైనా, నమ్మని వారైనా) దేవుని చేతిలో ఉన్నారని మనం అర్థం చేసుకోవాలి. కాదంటారా! అవుననే అంటుంది పరిశుద్ధ గ్రంథం.

**నా కాలగతులు నీ వశములో నున్నవి. ★**

పుట్టకముందు నుండి దేవుని ప్రణాళిక ప్రకారం తల్లి గర్భంలోకి ప్రవేశిస్తున్నాం. తల్లి గర్భంలో 9 నెలలు అతి జాగ్రత్తగా దేవుడు మనల్ని సంరక్షిస్తున్నారు. అలాగే పుట్టిన తరువాత జీవితంలో జరిగే మార్పులు కూడా దేవుని చిత్త ప్రకారమే జరుగుతున్నాయి. కాని అనేకుల జీవనం మాత్రం దేవునికి దూరంగానే ఉందని నేటి సమాజాన్ని చూస్తుంటే అర్థమౌతుంది. క్రైస్తవుల్లోనే అనేకులు దేవుని చిత్త ప్రకారం జీవిస్తున్నామని చెప్పుకుంటున్నారే గాని వారి ఇష్ట ప్రకారం (దేవుని ఇష్టం కాదు) జరిగించుటకు వేగిరపడుతున్నారు. ఇది ఎంతవరకు సమంజసం? ఒకసారి ఆలోచించండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

2018 జూలై 1-15

బిషప్ ఎం.ఎ.పాల్ గారు ఈమధ్య కాలంలో సేవకుల మధ్య మాట్లాడుతూ.. **"యేసు శిష్యులకున్న ఆధిక్యతేంటి?"** అన్న అంశంపై ప్రసంగించారు. యేసు శిష్యులుగా విశ్వాసులు ఎదిగేందుకు ఆ ప్రసంగం ఓ పాఠ్యాంశంలా ఉపయోగపడుతుందన్నది ఆనాడక్కడ కూడిన సేవకుల చర్చల్లో దొర్లిన ప్రధానాంశం. అందువల్ల ఆ ప్రసంగాన్ని 'క్రైస్తవనాడు' పాఠకులకు ఆగస్టు ప్రత్యేక సంచికలో అందించనున్నాం. చదివి దానిపై మీ అభిప్రాయాలను కూడా తెలపగలరని ఆశిస్తున్నాం - ఎడిటర్.

# కాపరి Vs అపవాది దాడి

చాలామంది దేవుని సేవకులు వారి జీవితాలలో విస్తారమైన సమస్యలు, దీర్ఘకాల వ్యాధులు, ఆర్థిక సమస్యలు, ఆందోళన, ఊహించని కుటుంబ విషాదాలను ఎదుర్కొంటు న్నారు. ఏం జరుగుతుంది? **'అంత్య దినములలో అపాయకరమైన కాలములు వచ్చును' (2 తిమోథి.3:1)** అని బైబిల్ హెచ్చరిస్తుంది. శత్రువు ఆధ్యాత్మిక నాయకులపై ఎంతో బలత్కారము చేస్తున్నాడు.



బిషప్.ఎం.ఎ.పాల్

**'గొఱ్ఱెల కాపరిని కొట్టుదును, గొఱ్ఱెలు చెదిరిపోవును' (మార్కు 14:27)** అనే విషయం నేటి తరమువారికి జ్ఞాపకము వచ్చేలా చేస్తున్నాడు. గనుక మనలో ప్రతి ఒక్కరి ప్రార్థనలు నాయకులకు రక్షణగోడగా ఉండాలి. ప్రతి కాపరి మరియు ఆధ్యాత్మిక నాయకులందరూ ఎల్లప్పుడూ ఒత్తిడిలో జీవిస్తారన్న విషయం మనందరికి తెలిసిందే. కొన్ని విషయాలు మనలను ఆందోళనకు గురిచేస్తాయి. ఉదాహరణకు - ప్రతినెలా వందలాది సేవకులు ఒత్తిడివలన, చల్లారిపోవుట వలన, ఓటమివలన పరిచర్యను విడిచిపెడుతున్నారు. అందులో 97శాతం మంది వారు ఎదుర్కొనే సవాలులకు తగిన శిక్షణ లేకపోవుట వలన అంటున్నారు. 87 శాతం మంది కాపరి పరిచర్య వారి బిడ్డలకు ప్రతికూలమైన పరిస్థితులను కల్పిస్తుందంటున్నారు. 70 శాతం మంది అధిక ఒత్తిడి, సరియైన పోషణ లేకపోవుట, ఆర్థిక సమస్యలు, బాధను పంచుకోవడానికి ఎవరూ లేకపోవుట, అనే కారణాలు చెబుతున్నారు. 65 శాతం మంది పరిచర్యలో ఉంటూ వదిలేయాలని అనిపిస్తుందని చెప్పేవారు. వీటన్నిటి మధ్య సాతాను తన ఇష్టానుసారంగా చెలరేగిపోతున్నాడు. ఈ కావలివారు ఎక్కడున్నారు? యేసు తనకు సంభవించబోయే శ్రమను ఎదుర్కొనుటకు ప్రార్థిస్తున్నప్పుడు శిష్యులు ఏరీతిగా నిద్రించారో అదే రీతిగా మనము చేయుచున్నాము. మీ ఆత్మీయ నాయకుల కోసం మీరు ఉపవసించి ప్రార్థిస్తున్నారా?

మనము ఏమి చెయ్యాలి? దేవుడు నాయకుల చుట్టూ ప్రతి విశ్వాసి ప్రార్థనా సహకారములు ఉండాలని పిలుస్తున్నాడు మరియు సార్వత్రిక సంఘము శత్రువు యొక్క దాడులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని కోరుతున్నాడు.

**'నా కుమారుడా, క్రీస్తుయేసునందున్న కృపచేత బలవంతుడవు కమ్ము**

**నీవు అనేక సాక్షులయెదుట నావలన వినిన సంగతులను ఇతరులకును బోధించుటకు సామర్థ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము' (2తిమోతి 2:1-2)**

**'ఏలయనగా, మనము పోరాడునది శరీరులతో కాదు, ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకార సంబంధులగు లోకనాధులతోను, ఆకాశ మండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము' (ఎఫెసీ 6:12)**

ఈ నాలుగు రకాల శక్తులు తరచుగా దేవుని సేవకులకు వ్యతిరేకముగా నిలిచి దాడిచేస్తున్నాయి.

**'మరియు ఒక గొప్ప స్వరము పరలోకమందు ఇలాగు చెప్పుట వింటిని - దివారాత్రము మన దేవుని యెదల మన సహోదరులమీద నేరము మోపువాడైన అపవాది పడద్రోయబడి యున్నాడు గనుక ఇప్పుడు రక్షణయు శక్తియు రాజ్యమును మన దేవునివాయెను; ఇప్పుడు అధికారము ఆయన క్రీస్తుదాయెను.' (ప్రకటన 12:10)**

అపవాది గర్జించు సింహమువలె దేవుని ప్రజలపై దాడిచేస్తూ నానావిధములైన సమస్యలను వారి కుటుంబాలలో బిడ్డల మధ్యలో, పరిచర్యలో సృష్టిస్తున్నాడు. ఇలాంటి పరిస్థితులలో మనము ప్రార్థించే స్త్రీ, పురుషుల యొక్క అవశ్యకతను గుర్తించాలి.

**'నేను దేశమును పాడుచేయకుండునట్లు ప్రాకారమును దిట్టపరుచుటకును, బద్దలైన సందులలో నిలుచుటకు, తగినవాడెవడని నేను ఎంత విచారించినను ఒకడైనను కనబడలేదు.' (యెహెజ్కేలు 22:30).**

ఇలాంటి గొప్ప యుద్ధంలో క్రీస్తు యొక్క సర్వశరీరము పాల్గొన్నప్పుడు, ఉపవాస ప్రార్థనల యొక్క అద్భుతమైన ఫలితాలను మనం చూడొచ్చు.

## బిషప్ ఎం.ఎ.పాల్ గారు తమ దగ్గరకొచ్చిన సేవకులతో మాట్లాడుతూ ఇలా అన్నారు..

- ఎవరైతే మందపై అధికారులుగా ఉండాలనుకుంటారో వారికి క్రీస్తు ఆత్మ లేనట్లే! మందకు మాదిరిగా ఉండాలనుకుని ఉంటున్నవారే క్రీస్తు ఆత్మ కలిగిన వారు!!
- నన్ను గురించి నేను పరిచయం చేసుకోడానికి రాలేదు. దేవుని గురించి పరిచయం చేయడానికే వచ్చాను. అందుకే ఆయన నన్ను ఏర్పరచుకున్నారు. మిమ్మల్ని కూడానేమో? ఆలోచించండి!
- సంఘాల్లో 10% (దశమ భాగం) ఇచ్చే వారెందరు?
- సేవకునికి సేవకులుంటారు? లేక అనుచరులుంటారా?
- డినామినేషన్‌కో సిద్ధాంతమా?

# 'జనసేన'లోకి.. జననాయకుడు ఆలీవర్ రాయి!



సేవా కార్యక్రమాల్లో ఆపన్నులకు సహకరించడమేగాని... అందు తనమన తేడాలు, కులమత భేధాలు చూడరన్నది ఆయన గురించి భీమిలి పరిసర వాసుల సాక్ష్యం. ఆధ్యాత్మికంగా, సామాజికంగా ఆయనేకార్యక్రమం చేసినా దానికయ్యే ఖర్చు కేవలం వారి సొంత ఆర్థిక వనరుల్లోనివే. విద్యావేత్తగా.. అనేకమంది విద్యార్థులకు సహకరిస్తూ విద్యాదాతగా పేరు గడించిన ఆలీవర్ రాయి కన్‌స్ట్రక్షన్‌లోనూ పేరెన్నికగన్నారని ఆయన సన్నిహితులు చెబుతుంటారు. అటువంటి నేపథ్యమున్న ఆలీవర్ రాయి ఇప్పుడు జనసేన పార్టీలో చేరడం అటు ప్రత్యర్థి రాజకీయ పార్టీల్లోను.. ఇటు ప్రజల్లోను చర్చనీయాంశమై ఆ యా పార్టీలనాయకులు, కార్యకర్తల్లోను ఇక్కడ అనేక చర్చలకు తెరతీయగలదని పలువురు భావిస్తున్నారు. రాబోవు ఎలక్షన్‌లో భీమిలి ముఖచిత్రం ఎలా మారనుందో వేచి చూడాల్సిందే!

ఇన్ని చర్చలకు కారణం - ఆలీవర్ రాయి తెదెపా, వైసిపి పార్టీల్లో గతంలో పనిచేసినవారుగావడమే. అంతేగాక ప్రస్తుత భీమిలి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి ఘంటా శ్రీనివాసరావు ఈ విషయంపై ఎలా స్పందిస్తారోనన్నదే! రాబోవు ఎలక్షన్లలో ఉత్తరాంధ్ర వాసులకు భీమిలి నియోజకవర్గ ఎన్నికే కీలకం! ఎందుకంటే రాష్ట్ర మంత్రి ఘంటా శ్రీనివాసరావు మళ్లీ తానక్కడే పోటీచేస్తాననడమే!!













# విశాఖలో జరిగిన సేవకుల - క్రైస్తవుల 'సమైక్య' మహోత్సవము



బ్రదర్ పి.సతీష్ కుమార్



బిషప్ కె.ఆర్.సింగ్



బ్రదర్ శామ్యూల్ కర్మోజి



రెవ.డా.పి.ఐజక్



బిషప్ జాన్ పి.లాజరస్



డా.జాన్ వెస్లీ



రెవ.జ్యోతిరాజు



రెవ.డా.రంగరాజు



పాస్టర్ చార్లెస్ పి.జాకబ్



రెవ.దేవదాసు



బ్రదర్ రాజా

ప్రత్యేకగీతాలు ఆలపించిన



బ్రదర్ సాహస్ ప్రిన్స్



సిస్టర్ శ్రేష్ఠ కర్మోజి

◆ ప్రసంగీకుల మాటల్లో దొర్లిన లోపాలు! ◆ అత్యుత్సాహంతో ఏం మాట్లాడుతున్నారో కూడా ఎరుగని వైనం!!

ఈ మీటింగ్ సంబంధించి గత 'క్రైస్తవనాడు'లో వచ్చిన ఆర్టికల్‌నుబట్టి 'క్రైస్తవనాడు' ఏనాడూ బ్రదర్ సతీష్ కుమార్‌ని విమర్శించదు, కాంప్రమైజ్ అయిన పేపరు... ఇలా అనేక విమర్శలు 'క్రైస్తవనాడు' పేనా రేగాయని వింటున్నాం. వాటన్నిటికీ జవాబుగా బ్రదర్ వైకెయార్ 'వాక్యానుసార' విశ్లేషణ ఈనెల్లోనే 'క్రైస్తవనాడు' (1-15)లో కొంత సమాచారం ఇవ్వాలనుకున్నాం. అయితే, అందుకు సంబంధించిన వివరణ పాఠ్యాంశాలుగా పనికొస్తాయన్న అనేకుల కోరికతో కాస్త ఆగాము - ఎడిటర్.

**సోషల్ మీడియాలో కుల గోలెందుకు?!** ఈ మీటింగుకి సంబంధించి పెట్టిన ఓ పోస్ట్‌లో డా.పి.సతీష్ 'నాయుడు' అని కుల ప్రస్తావన తెచ్చారు. అందుక్కారణం - ఆయన 'కాపు' కులానికి చెందినవారు కాబట్టి ! రేపు నాదీ 'కాపు' కులమేనని తెలిసి నన్నాలా సంబోధించే ప్రబుద్ధులు బయల్దేరొచ్చు! ఇది క్రైస్తవులకు తగదని, కుల ప్రస్తావన చేస్తే ఆ కులాన్ని క్రీస్తుకి అంటగట్టేస్తున్నారని తెలుపుతూ 'క్రైస్తవనాడు' గతంలోనే వ్రాసింది. 'కుల పట్టింపులున్నవారు క్రైస్తవులు కారు.. కాలేరు. క్రైస్తవులైనవారు కులాల్ని పట్టించుకోరన్నది దేవుని మనసెరిగినవారి హితవు'... హితోక్తులు వినుట శ్రేయస్కరం - బ్రదర్ వైకెయార్.


## 'ఐక్యత' కోసం... ఆరాటాలా లేక పోరాటాలా?





అనేక ఆటంకాలు, వివాదాల మధ్య జరిగిన ఈ కార్యక్రమం క్రైస్తవ లోకానికి అనేక పాఠాలు నేర్పిందని చెప్పకతప్పదు. అయినా సరే ఈ కార్యక్రమం తెలుగురాష్ట్రాల్లో క్రైస్తవులను ఒక్కతాటిపై తెచ్చేందుకు ప్రయోజనకరం కాగలదన్నది పెద్దలమాట! మనదగ్గర మొదలైన ఇటువంటి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరిగితే మేలని, అందుకై మా ప్రార్థనా సహకారాలు అందించేందుకు మేమెల్లప్పుడూ సిద్ధమన్నవారూ ఉన్నారని వినుట ఎంతో సంతోషించదగ్గ పరిణామం. అయితే ఈ సభ జరిగిన తరువాత హైద్రాబాద్‌లో డా.పి.జె.స్టీఫెన్ పాల్ మరోసభ ఏర్పాటుచేసారు. ఆ సభ విశాఖలో పాల్గొనని మరికొందరి టివి స్పీకర్లతో జరిగింది. అది కూడా 'ఐక్యత' పేరటే! ఇది 'ఐక్యతకోసం ఆరాటమా లేక పోరాటమా' అంటున్నారు ఇవి తెలిసినవారు. ఇలా ఎవరికి వారు 'ఐక్యత' అంటూ విడివిడిగా సభలు నిర్వహించేకంటే అటువంటివారందరూ 'ఐక్యత'తో సభలు నిర్వహించాలన్నదే అత్యధికుల కోరిక, ప్రార్థన కూడాను! అవునో కాదో ఆలోచించాల్సిన అవసరం అందరికి ఉంది. గత 'క్రైస్తవనాడు'లో ప్రచురించబడిన 'విశాఖలో "కొందరు కలిసిన" ఫొటో'నే ఎంతో సంతోషింపజేస్తే అందరూ కలిస్తే ఇంకెలా ఉంటుందో ఆలోచించమని పలువురు కోరుతున్నారు. అదే ఫొటో మరోసారి పైన ఇచ్చాం.

# ప్రకటన గ్రంథము 9



**'ప్రకటన గ్రంథం' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!**

తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు – **ఎడిటర్.**

ఆ సమయములో ఒక రెప్ప పాటున వారు పునరుత్థానము పొందుకొందురు (1కొరింథీ 15:51-58). ఈ సత్యము పౌలు మనకు తెలియచేయుచున్నాడు (1థెస్స 4:14, గలతి 1:12). అట్లు పునరుత్థానము పొందిన పరిశుద్ధులు ఇక సదా ప్రభువుతో ఉంటారు (1థెస్స 4:17) అనగా తరువాత భూమిపై 7 సంవత్సరములు శ్రమలు కలుగుచుండగా పరిశుద్ధులు పరలోకమందు ఉందురు. ఆ తరువాత ప్రభువు ఈ భూమిపైకి దిగివచ్చునపుడు పరిశుద్ధులుకూడా ఆయనతో దిగి వచ్చెదరు (జెకార్యా14:1-5, మత్తయి 24:29-31, 25:31-46, యూదా 14, ప్రకటన 19:11-21). పరిశుద్ధులు పరమందు నూతన యెరుషలేములో ఉంటారు కాని క్రీస్తుతో కూడా 1000 సంవత్సరములు ఈ లోకమును ఏలుదురు (ప్రకటన 20:4-10, 21:9-10, హెబ్రీ 12:22-23). పరిశుద్ధులు తమ భవనమైయున్న నూతన యెరుషలేముతో పాటు ఈ లోకమును దిగివచ్చి క్రొత్త భూమిపై సదా జీవించెదరు (ప్రకటన 21 మరియు 22).

3:11 "ఎవడును నీ కిరీటమునపహరింపకుండనట్లు నీకు కలిగిన దానిని గట్టిగా పట్టుకొనుము". అనగా విశ్వాసము స్థిరముగా లేని యెడల క్రైస్తవులు తమ కిరీటములను కోల్పోయే అవకాశాలు ఉన్నాయని గ్రహించాలి. (ప్రకటన 2:10) 3:12 నందు "జయించువానిని నా దేవుని ఆలయములో ఒక స్తంభముగా చేసెదను అని చదువగలము. అనగా జయ జీవితము జీవించువారు ఒక స్తంభము వలె స్థిరపరచబడుదురనియు మరియు దేవుని ద్వారా అధికారము పొందుదురనియు అర్థము (గలతీ 2:9, 1తిమో 3:15). దేవుని ఆలయము అనగా విమోచింపబడిన వారి యొక్క నిత్య నివాసము (ఎఫెసీ 2:19-22).

3:12 నందు నూతన యెరూషలేమను పేరు అతని మీద వ్రాయబడును. ఇట్లు జయించువారి పై అలంకారముగా కాక నిజముగా దేవుడు వ్రాయును అని మనము గ్రహించాలి (ప్రకటన 7:1-8, 14:1, 22:4). అదే విధముగా క్రూరమృగముయొక్క ముద్ర కూడ వాస్తవముగా ఉండునని గ్రహించాలి (13:16, 14:11, 19:20, 20:4).

3:12 నందు నూతన యెరూషలేము పట్టణము పరలోకము నుండి దిగి వచ్చునని చదువుచున్నాము. ఈ సత్యమును నమ ప్రకటన 21:2, 21:9-10, 21:23-27, 22:1-3 నందు కూడ చూడగలము.

## లవొదికయ సంఘము

ఇది ఫ్రుగ్నియలో ఉన్న పట్టణము, కొలస్సై పట్టణమునకు కొద్ది దూరమున పశ్చిమమున ఈ పట్టణముండెను.

3:14. నందు ఆమేన్ అనువాడు ని చదువుచున్నాము. ఆమేన్ అనగా సత్యము అని అర్థము (2కొరింథీ 1:20) యోహాను 1:51లో "నిశ్చయము" అనగా ఆమేన్ అని అర్థము నిశ్చయము (లేక ఆమేన్) అను మాట యేసు ప్రభు 103 పర్యాయములు 4 సువార్తలలో పలికియున్నాడు మిగతా 62 గ్రంథములలో కేవలం 62 పర్యాయములు మాత్రమే ఈ మాట ప్రయోగించబడినది.

3:14 నందు యేసుక్రీస్తు సత్యసాక్షిగా చెప్పబడియున్నాడు. ఇట్లు యేసుక్రీస్తును గురించి 10 విషయములు (ప్రత్యేకతలు) 1:5 నుండి 1:10 వారి కున్న 1వ అధ్యాయము వాక్యానములలో నేను వ్రాసినది చదువగలరు. లవొదికయ సంఘముయొక్క లోపములను 3:15-17 నందు చదువగలము ఈ లోపములను బట్టి సంఘము మారుమనస్సు పొందవలెను. (3:19,2:5,2:16, 3:3).

3:14 నందు దేవుని సృష్టికి ఆదియు యైనవాడు అని చదువుచున్నాము. అనగా సమస్తమును ఆది యందు సృష్టించుట ప్రారంభించినవాడు (యోహాను1:3, ఎఫెసీ 3:9, కొలస్సీ 1:15, హెబ్రీ 1:12, 11:3). కనుక యేసుక్రీస్తు ఒక సృష్టించబడిన వ్యక్తి కాదు ఎందుచేతననగా అతడు సృష్టించబడినవాడుగా గాక నిత్యత్వములో ఉన్న వ్యక్తి గా బైబిలులో చదువుచున్నాము. (యెషయా 9:6-7, మీకా 5:2, యోహాను 1:1-2,హెబ్రీ 1:8, ప్రకటన 1:8). లవొదికయ సంఘముల యొక్క లోపములను 3:15-17 నందు చదువగలము. ఈ లోపములను బట్టి సంఘము మారు మనుస్సు పొందవలెను (3:19, 2:5, 2:16, 3:3).

3:18 నందు "నీకు దృష్టికలుగునట్లు నీ కనులకు కాటుకను నా యొద్ద కొనుమని నీకు బుద్ధి చెప్పుచున్నాను" అనగా వీరు పరిశుద్ధాత్మ ద్వారాను మరియు దేవుని వాక్యము ద్వారాను వెలిగింపబడవలెను. (కీర్తనలు 9:8, ఎఫెసీ 1:18, హెబ్రీ 6:4, 1యోహాను 2:27).

3:18 నందున్న తెల్లని వస్త్రములు పరిశుద్ధుల నీతిక్రియను సూచించున్నవి (19:8).

3:19 నందు "నేను ప్రేమించువారినందరిని గద్దించి శిక్షించుచున్నాను" అని చదువగలము. దేవుని ద్వారా రక్షింపబడుట అనునది ఒక ముఖ్య అంశము అయియున్నది ఈ అంశము పఠించుట ఎంతో అవసరము గనుక దేవుడు ఎందును బట్టి శిక్షించును అను దానికి ఈ క్రింది 8 కారణములు గమనించగలము.

1. మానవులుమాట విననపుడు (యోబు 33)
2. పాపము చేసినపుడు (2సమూ 7:14)
3. దేవునికి కోపము కలిగించునపుడు (కీర్తన 6:1, 38:1)
4. దేవుని విడిచిన యెడల (కీర్తన 89:30-32).
5. మనలను మనమే విమర్శించు కొనక పోవుటవలన (1కొరి11:31-32)
6. మొండిగా తిరుగుబాటు చేయునపుడు (ద్వితి 11:2-6, లేవి 26:14-31, సంఖ్యా 14).
7. శరీరేచ్ఛలను బట్టి విత్తునపుడు (గలతీ 6:7-8)
8. దేవుడు తన కుమారులను చక్క చేయుటకు హెచ్చరిక అవసరమయినపుడు (హెబ్రీ 12:5-10, ప్రకటన 3:19) దేవుని ద్వార శిక్షింపబడుటను రెండు రకములుగా భాగింపవచ్చును.

1. ఎ. దేవుడు తన కుమారులను దూషించకుండుటకు (1తిమో 1:20, 1కొరింథీ 5:5)
సి. విద్య అభ్యసించునపుడు క్రమశిక్షణకు (అపో॥7:22, 22:3) డి. దేవుని కృప ద్వార నేర్పించబడుటకు (తీతుకు 2:12)

ఇ. క్రైస్తవులట విత్తుతాడో అదే పంట కోస్తాడు అను వాస్తవ సత్య ఆధారముగా పాపము యొక్క ఫలములను అనుభవించుట ఇట్లు తిరుగుబాటు చేయు ప్రజలపై ఉన్న శాపములు మరియు తెగుళ్ళు లేవి.కా॥26 అధ్యాయములో చదువగలము. అనగా వ్యాధులు (26:16). మరణములు (26:17). భూమి ఫలించకుండుట (26:20) అడవి మృగములకు అప్పగింపబడుట (26:22). యుద్ధములలో అపజయములు (26:25). పట్టణములు నాశనమగుట (26:29-31) మొదలగునవి. ప్రకటన 3:10 లో "నేను ప్రేమించు వారిని గద్దించి శిక్షించుచున్నాను" అని చదువుచున్నాము. అదే విధముగా హెబ్రీ 12:6 లో చదువుచున్నాము. కనుక దేవుని ద్వారా శిక్షింపబడుటను గురించి తెలిసియుండుట అవసరము. దేవుడు మానవులను పాపము చేయునపుడే శిక్షించు వాడని మనము గ్రహించాలి (లేవి.కా॥26 మరియు ద్వితియో 28 మొత్తము చదువాలి) కనుక మానవులకు తెగుళ్ళు సంభవించినపుడు లేక ఒక మానవుడు రోగి అయియున్నపుడు దానికి కారణముంటుంది. మరియు ఆ కారణమును దేవుడు ఆ అవిధేయత వలన కలుగునని చదువగలము. అట్టి సమయములో ఘనుడగు మధ్యవర్తి అనగా దేవుని సందేశమును అనగా మారుమనస్సు మరియు దేవుని ద్వారా క్షమాపణ సందేశమును అందించు వ్యక్తి ఉన్న యెడల ఆ వ్యాధి నొందిన వ్యక్తి దేవుని కరుణ పొందుకొనును(యోబు 33:23) అప్పుడు విడుదల ప్రకటించు దేవుని మాటలను యోబు 33:23లో చదువుచున్నాము కనుక ఇట్టి సమయములో దేవుని సందేశము అందించు వ్యక్తి ఆ వ్యాధిగ్రస్తునితో దేవుడు లేక వ్యాది కలిగి యుండుట దేవుని చిత్తము అనునట్టి నిరత్సాహకరమైన మాటలు పలుకకూడదు. కనుక మధ్యవర్తి (దేవుని సందేశము అందించువాడు) సరియైన సందేశము అందించినపుడు, వ్యాధిగ్రస్తుడు తాను చేసిన పాపమునకు ప్రాయశ్చిత్తము పొందుకుంటాడు. యోబు 33:24 అనగా యేసుక్రీస్తు సిలువలో చేసిన బలియాగము ద్వార ఉన్న ప్రాయశ్చితము పొందుకుంటాడు. కనుక వ్యాధిగ్రస్తులైన వారు దేవుడు తన్ను ప్రేమించు వారిని గద్దించి శిక్షించుచున్నాడు (ప్రకటన 3:19) కనుక దేవుని ప్రేమను అనుభవించుటకు జీవితమంత ఈ వ్యాధి ఈలాగే అనుభవించుట దేవుని చిత్తముగా భావించకూడదు. అట్టివారు దేవుడు స్వస్థపరుచుదనని ఇచ్చిన వాగ్దానములను పొందుకొని స్వస్థత పొందుకొవలెను (నిర్గమ 15:26, కీర్తన 91, 103:3, మత్తయి 7:9-11, 17:20, 21:22, మార్కు 9:23, 11:22-24, యోహాను 14:12-15, 15:7, 15:16, 1పేతురు 2:24, 2యోహాను 2, యాకోబు 5:14-16). దేవుని శిక్షణ కాక సామాన్యముగా కూడ క్రైస్తవులకు రోగములు వస్తాయా ? ఈ ప్రశ్న జవాబు ప్రాముఖ్యమైనది. క్రైస్తవులకు కూడ అంటు రోగములు వచ్చుట శరీరమందు లోపాలు కలిగియుండుట సంభవించగలదు. అంటు రోగము అంటురోగమైనందున అంటుకుంటుంది. శరీరమందున ఇతర లోపములు సరియైన ఆహరము లేనందున లేక శరీర వ్యాయమము లేనందున లేక తమ శరీరమును బట్టితగు జాగ్రత్తలు తీసుకొననందున సంభవిస్తాయి. కాని ఇట్టివి సాతాను ద్వార కూడ కలుగనని కూడ మనము గ్రహించాలి. కనుక దేవుని వాగ్ధానములను పొందుకొని సాతానుని ఎదిరించి స్వస్థత పొందుకోవాలి లేని యెడలీ బాధలు అనుభవించుచునే ఉండవలసి వచ్చును (యాకోబు 4:7, 1పేతురు 5:7-9, ఏఫెసీ 4:27, 6:10-18). ఒకటి మాత్రము గ్రహించాలి. రోగములు, వ్యాధులు అవి ఏ విధముగా వచ్చినను దేవునికి విధేయులగు వారికి సంభవించినపుడు దానికి దేవుడు బాధ్యుడు కాడు. ఒకవేళ ఆలాగు చెప్పిన యెడల సాతానునకు సహకరించిన వారమగుదుము (యోహాను 10:10, లూకా 13:16, అపో॥10:38). మరి నీతిమంతుడైన యోబు దేవుని ద్వార రోగి అయి యుండెనని మనము అట్టి అవిశ్వాసములో ఉండకుడదు యోబునకు యేసుక్రీస్తు సువార్త అందించబడలేదు. ఒక నిబంధన లేక వాగ్ధానము లేక వ్రాయబడిన దేవుని ప్రవచనములు ఆయన పొంది యుండలేదు. అయినను యోబు చివరలో స్వస్థత పొందుకున్నాడు. కనుక యోబు రోగి అయియుండెనని మనము కూడ రోగులమై ఉంటామని సంతృప్తి చెందక యోబు తన జీవితపోరాటములో చివరిగా స్వస్థత పొందియున్నాడని మనము కూడ విశ్వాసము ద్వార స్వస్థత పొందుకోవాలి (యోబు 42:10, యాకోబు5:10-11). ప్రకటన 3:10 నందు "దేవుడు తన్ను ప్రేమించు వారిని గద్దించి శిక్షించునని చదువుచున్నాము. కాని ఈ శిక్ష వారుమారుమనస్సు పొందుటకు దేవుడు శిక్షించుచున్నాడు. (ప్రకటన 3:11) లోక రీతిగా ఉన్న తండ్రి తన కుమారుడు వ్యాధిగ్రస్తుడై ఉండాలని కోరుకొనడు. అదే విధముగా పరమందున్న మన తండ్రి మనము వ్యాధిగ్రస్తులమై ఉండవలెనని కోరుకొనడు (మత్తయి 7:7-11, లూకా 11:9-13).

3:21 నందు జయజీవితము జీవించు వ్యక్తిని యేసుక్రీస్తు ప్రభువు తనతో కూడ తన సింహాసనముపై కూర్చుండ నిచ్చెదని తెలియచేయుచున్నాడు. ఇది జయజీవితము జీవించు వారికి దేవుడు ఇచ్చునట్టి గొప్ప ఆశీర్వాదము, కాని యేసుక్రీస్తు ప్రభువు జయజీవితము జీవించువారికి మొత్తముగా 18 ఆశీర్వాదములను ప్రకటన 2,3 అధ్యాయములలో తెలియచేయుచున్నాడు.

## *18 ఆశీర్వాదములు*

1) జీవ వృక్షము (2:7) 2) జీవ కిరీటము (2:10, 3:11). 3) రెండవ మరణము వలన హాని ఉండదు (2:11, 20:14). 4) మరుగైన మన్నా (2:17). 5) తెల్లని రాయి మరియు క్రొత్త పేరు (2:17). 6) రెండవ రాకడలో ఎత్తబడుట (2:25, 3:11, 1థెస్స 4:16, ఫిలిప్పీ 3:21, కొలస్సీ 3:4, 1కొరింథీ 15:23, 1కొరింథీ 15:51-58).
7) జనులపై అధికారము (2:26-27). 8) తిరుగుబాటు చేయువారికి అపజయము (2:27). 9) వేకువ చుక్క (2:28). 10) తెల్లని వస్త్రములు ధరించి క్రీస్తుతో సంచరించుట (3:4-5). 11) జీవ గ్రంథములో నిరంతరము పేరు ఉండుట (3:5,22:18-19). 12) దేవుని యెదుట అతని పేరు క్రీస్తు ఒప్పకొనుట (3:5). 13)దేవుని ఆలయములో ఒక స్తంభముగా ఉండుట (3:12). 14) దేవుని పేరు అతనిపై వ్రాయబడుట. 15)దేవునితో నిరంతరము ఉండుట (3:12). 16) నూతన యెరుషలేము పేరు అతనిపై వ్రాయబడుట (3:12). 17) క్రీస్తు యొక్క క్రొత్త పేరు అతనిపై వ్రాయబడుట (3:12). 18) నిత్యము ఉండు సింహాసనము మరియు నిత్య రాజ్యము (3:21,1:6, 5:10, 11:15, 22:4-5).

(10వ భాగం తదుపరి 'క్రైస్తవనాడు'లో)

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

**డా.జాయ్ చెరియన్ (ఫౌండర్ : యు.పి.ఎఫ్. హైద్రాబాద్) రచించిన 'హృదయపరీక్ష' పుస్తకంలోని ఆర్టికల్స్‌ను పాఠకులకు అందించాము. 2018 జూన్ 1-15 నుంచి వారు వ్రాసిన '1000 దేవుని వాగ్దానములు' పుస్తకంలోని ఆర్టికల్స్‌ను అందిస్తున్నాం. చదవండి.. మీ స్పందనలూ తెలపండి. విశ్వాసులు బలపడేందుకు ఈ ఆర్టికల్స్ తోడ్పడగలవని భావిస్తున్నాం. డా. జాయ్‌చెరియన్ గారు 'క్రైస్తవనాడు'కు అందిస్తున్న ప్రార్థనా సహకారములను బట్టి ఈ సందర్భానా వారికి మా కృతజ్ఞతలు తెలుపుతున్నాం**

**- బ్రదర్ వైకెయార్ కుటుంబం, తెలుగు రాష్ట్రాలు.**

## 5. నీవు నడుచు మార్గమంతటిలో నీ దేవుడైన యెహోవ నీకు తోడైయుండును. -యెహోషువ 1:9

నీతిమంతుల మార్గము అంతకంతకూ తేజరిల్లుతుంది. ఎందుకంటె దేవుడు వారికి తోడుగా వుంటాడు. దేవుడు నీ మార్గములో తోడుగా వుండాలంటే నీవు పాటించవలసిన షరతులు.

**"నీవు బ్రదుకు దినములన్నిటను ఏ మనుష్యుడును నీ యెదుట నిలువలేక యుండును; నేను మోషేకు తోడై యుండినేట్లు నీకును తోడైయుందును. నిన్ను విడువను నిన్ను ఎడబాయను, నిబ్బరముగలిగి ధైర్యముగా నుండుము. వారికిచ్చెదనని నేను వారి పితరులతో ప్రమాణము చేసిన యీ దేశమును నిశ్చయముగా నీవు ఈ ప్రజల స్వాధీనము చేసెదవు. అయితే నీవు నిబ్బరముగలిగి జాగ్రత్తపడి బహు ధైర్యముగానుండి, నా సేవకుడైన మోషే నీకు ఆజ్ఞాపించిన ధర్మశాస్త్రమంతటి చొప్పున చేయవలెను. నీవు నడుచు ప్రతిమార్గమున చక్కగా ప్రవర్తించునట్లు నీవు దానినుండి కుడికైగాని యెడమకుగాని తొలగకూడదు. ఈ ధర్మశాస్త్ర గ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడినవాటన్నిటిప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించినయెడల నీ మార్గమును వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు. నేను నీకాజ్ఞయిచ్చియున్నానే. గదా, నిబ్బరముగలిగి ధైర్యముగా నుండుము, దిగులుపడకుము జడియకుము. నీవు నడుచు మార్గమంతటిలో నీ దేవుడైన యెహోవా నీకు తోడైయుండును."- యెహోషువ 1:5-9.**

ఇశ్రాయేలు ప్రజలను ఐగుప్తునుండి కనానుకు నడిపించడానికి ఫరో బానిసత్వము నుండి విడిపించడానికి మోషేను నాయకుడిగా దేవుడెన్నుకున్నాడు. మోషే మృతినొందిన తరువాత ఈ భారము యెహోషువ భుజములమీద పడింది. యెహోషువ భయపడు సమయములో దేవుని వాక్కు ఆయనను బలపరచింది. నీవు భయపడకు నేను నీకు తోడైయుంటాను అన్నాడు. దేవుడు ఆజ్ఞాపించిన ప్రతిది చేయమని చెప్పాడు. దేవుడు నీకు తోడుగా వుంటే నీ మార్గము గరుకుగా వుంటే ఏమిటి? అరణ్యమయితే ఏమిటి? ఎడారి అయితే ఏమిటి. సమస్తం ఆయన స్వాధీనములో వుంచుకుంటాడు. ఉద్యోగం లేదని, పిల్లలు మాట వినడం లేదని, బాధపడకు, చింతించకు. నీకు దేవుడు తోడుగా వుంటే సమస్తము చక్కపరుస్తాడు. దేవుడి మాటలమీద ఆశ పెట్టుకో. ఎవడు యెహోవా మీద ఆశపెట్టుకొనునో ఆ నరుడు ధన్యుడు. ఆయన వాక్యము దివారాత్రము ధ్యానించు దాని ప్రకారము నడుచుకో. అప్పుడు దేవుడు నీకు తోడుగా వుండి అసాధ్యమైన వాటినికూడా సాధ్యపరుస్తాడు.

## 6. ఆయన తన భక్తులను విడువడు - కీర్తన 37:28

**"ఏలయనగా యెహోవా న్యాయమును ప్రేమించువాడు ఆయన తన భక్తులను విడువడు వారెన్నటెన్నటికి కాపాడబడుదురు గాని భక్తిహీనుల సంతానము నిర్మూలమగును."** - కీర్తన 37:28

ఏ భక్తుడినయినా దేవుడు విడిచిపెట్టినట్లు పరిశుద్ధ గ్రంథములో కాని జీవివతములో కాని ఏమైనా రుజువుందా? భక్తులు విడువబడ్డారని ఎవరైనా చెప్పగలరా? దేవునితో నడిచి దేవుని మాట విని ఆయన సేవచేసినవారు ప్రార్థించేవారు పతనమైనట్లు ఎక్కడైనా విన్నారా? పరిశుద్ధ గ్రంథములో దావీదు భక్తుడు కీర్తన 37:25లో ఈ విధముగా సాక్ష్యమిస్తున్నాడు.

**"నేను చిన్నవాడనై యుంటిని ఇప్పుడు ముసలివాడనైయున్నాను అయినను నీతిమంతులు విడువబడుట గాని వారి సంతానము భిక్షమెత్తుట గాని నేను చూచియుండలేదు. దినమెల్ల వారు దయాళురై అప్పు ఇచ్చుచుందురు వారి సంతానపువారు ఆశీర్వదింపబడుదురు."** - కీర్తన 37:25,26

**"భక్తులు విడువబడరు"** అంటే అర్థం భక్తిహీనులు విడువబడతారన్నమాట. భక్తులకు శ్రమలు రావని కాదు. భక్తులకు, దేవునితో నడిచేవారికి శ్రమలెక్కువగా వస్తాయి. శ్రమల తర్ఫీదులోనే ఆయన వారిని తనకు పనికివచ్చే పాత్రలుగా చేస్తాడు. ఇనుప ఆయుధం పదునవ్వాలంటే నిప్పులో పడాలి. అగ్నిలో కాలిన తరువాత కమ్మరి తిరిగి దానిని సుత్తెతో కొడతాడు. మన జీవితాలు నలిగినప్పుడే శ్రమలో విరువబడినప్పుడే ఇతరులకు ఆశీర్వాదకరముగా మలచబడుతాయి. కాని శ్రమలో భక్తులకు దేవుడు తోడుగా ఉండి వారిని విడిపిస్తాడు. శ్రమలో వారిని ఒంటరిగా విడువడు.

**"అయితే యాకోబూ, నిన్ను సృజించినవాడగు యెహోవా ఇశ్రాయేలూ, నిన్ను నిర్మించినవాడు ఈలాగు సెలవిచ్చుచున్నాడు - నేను నిన్ను విమోచించియున్నాను భయపడకుము, పేరుపెట్టి నిన్ను పిలిచియున్నాను నీవు నా సొత్తు. నీవు జలములలో బడి దాటునప్పుడు నేను నీకు తోడైయుందును నదులలో బడి వెళ్లునప్పుడు అవి నీ మీద పొర్లిపారవు. నీవు అగ్ని మధ్యను నడచునప్పుడు కాలిపోవు, జ్వాలలు నిన్ను కాల్చవు."**

- యెషయా 43:1,2

షద్రకు, మేషాకు, అబెద్నెగోలను అగ్నిగుండములో వేశారు. కాని వారు కాలిపోలేదు. దేవుడు నాల్గవవాడిగా వారి మధ్య ఉన్నాడు. దానియేలును సింహపు బోనులో వేశారు. దేవుడు సింహపు నోరును మూశాడు. ఆయన భక్తులను ఆయనే కాపాడుతాడు. నా జీవితంలో వ్యక్తిగతంగా ఎన్నోసార్లు దేవుని కృపను ఆయన హస్తబలమును అనుభవించాను. ఎన్నో వ్యాధులు సంభవించాయి. గొంతులో కంతి వచ్చింది. గైనిక్ ప్రాబ్లెమ్ రక్తస్రావంతో బాధ పడ్డాను. మోకాళ్ల నొప్పులు సేవలో ఎన్నో ఆటంకాలు, ఇంటా బయటా పోరాటం వ్యతిరేకత, వీటన్నిటిని ప్రార్థనద్వారా దేవుని కృపతో గెలువగలిగాను. డాక్టర్స్ ఆపరేషన్ చేయాలన్నారు. కాని దేవుడు నామీద కత్తి పడకుండా ఆయనే ముట్టి స్వస్థపరచాడు. నీవు దేవుడు మాట విని ఆయనను హత్తుకొని ఉంటే దేవుడు నీకు సహాయం చేస్తాడు. నిన్ను చేయి విడువడు నిన్ను నాశనము చేయడు.

మా నాన్నగారు (పాస్టరు రెవ.ఎ.ఎన్.మాథ్యూ) దేవుని పిలుపుకు, దర్శనమునకు లోబడి ఆయనకు సమస్తమును విడిచిపెట్టి స్వజనమును విడిచి భాషరాని తెలుగు రాష్ట్రమునకు యౌవనకాలములో చేతిలో చిల్లిగవ్వలేకుండా కేవలం బైబిల్, ఒక పెట్టె పట్టుకొని మా తల్లితో కలిసి వచ్చారు. భాషరాని ప్రదేశం, గుర్తింపు లేదు. ఎవరూ ఆదుకునేవారు లేరు. ఎన్నో ఉపవాసములతో మైళ్లకు మైళ్లు నడుస్తూ వీధి ప్రసంగాలు చేసాడు. వారి సేవా జీవితంలో అనేక శ్రమలు, కన్నీరు, ఉపవాసములు, ఉపద్రవములు ఎదుర్కొన్నారు. కాని వారిని పిలిచిన దేవుడు నమ్మదగినవాడు. వారిని ఎడబాయలేదు. ఆయన సంతానమైన మమ్ములను దేవుడు ఎంతగానో దీవించాడు. నీతిమంతులు విశ్వాసం మూలముగా బ్రదుకుతారు.



**డా.జాయ్ చెరియన్**
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

**"క్రీస్తు ప్రేమనుండి మనలను ఎడబాపు వాడెవడు? శ్రమయైనను బాధయైనను హింసయైనను కరవైనను వస్త్రహీనతయైనను ఉపద్రవమైనను ఖడ్గమైనను మనలను ఎడబాపునా?"**

- రోమా 8:35

**"ఇందునుగూర్చి వ్రాయబడిన దేమనగా నిన్నుబట్టి దినమెల్ల మేము వధింపబడినవారము. వధకు సిద్ధమైన గొఱ్ఱెలమని మేము ఎంచబడినవారము. అయినను మనలను ప్రేమించినవాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము."**

- రోమా 8:36,37

భక్తులకు భయం లేదు. రేపేమవుతుందో అనే చింతలేదు. వారు దేవుని నీతిని రాజ్యమును వెదుకుతూ విశ్వాసంతో ముందుకు నడుస్తారు. ముదిమి వచ్చువరకు తల నెరయువరకు వారిని ఎత్తికొని నడిపించువాడు దేవుడే. తాను అభిషేకించినవారికి ఆయన దుర్గముగా ఉంటాడు.

## 7. ఆయన నీ ప్రాణమును కాపాడును -కీర్తన 121:7

**"ఏ అపాయమును రాకుండ యెహోవా నిన్ను కాపాడును ఆయన నీ ప్రాణమును కాపాడును."**

- కీర్తన 121:7

ఈ వాగ్దానం చదవగానే ఎంత హాయిగా అన్పిస్తుంది! భయాలన్నీ పోతాయి. కొంతమందికి ఎప్పుడూ ప్రాణభయము. చచ్చిపోతానేమో, చనిపోతే సంపాదించింది ఏమయిపోతుందో అనే భయము. పిరికివారు రోజుకి వెయ్యిసార్లు చస్తారు. కాని ధైర్యవంతుడు ఒకేసారి చనిపోతాడు. వారికి చావు కూడా ఒక ప్రమోషన్ వంటిదే. ఊరికే భయపడక ఆయన మాట విను. ఆయనలో ఉండు. ఆయన ఆజ్ఞలు కట్టడలు అనుసరించి నడువు. ప్రార్థనలో సహవాసములో ఉండి ఆయన వాక్యము చదువు, ధ్యానించు. అప్పుడు నీవు నీ దినముల లెక్క సంపూర్తి చేస్తావు. మామిడి పూత పిందెలన్నీ పండ్లుకావు. కొన్ని అకాలములో గాలికో, వర్షానికో నేల రాలిపోతాయి. విశ్వాసివైన నీవు అకాలమరణము పొందకుండా నీ దినముల లెక్క సంపూర్తి చేసి పూర్ణ వయస్సుతో సమాధి చేరాలంటే షరతు ఒక్కటే ఆయన మాట వినడం.

**"అయితే నీవు ఆయన మాటను జాగ్రత్తగా విని నేను చెప్పినది యావత్తు చేసినయెడల నేను నీ శత్రువులకు శత్రువును నీ విరోధులకు విరోధియునై యుందును. ఎట్లనగా నా దూత నీకు ముందుగా వెళ్లుచు, అమోరీయులు హిత్తీయులు పెరిజ్జీయులు కనానీయులు హివ్వీయులు యెబూసీయులను వారున్న చోటుకు నిన్ను రప్పించును, నేను వారిని సంహరించెదను. వారి దేవతలకు సాగిలపడకూడదు, వాటిని పూజింపకూడదు; వారి క్రియలవంటి క్రియలు చేయక వారిని తప్పక నిర్మూలముచేసి, వారి విగ్రహములను బొత్తిగా పగులగొట్టవలెను. నీ దేవుడైన యెహోవానే సేవింపవలెను, అప్పుడు ఆయన నీ ఆహారమును నీ పానమును దీవించును. నేను నీ మధ్యనుండి రోగము తొలగించెదను. కడుపు దిగబడునదియు, గొడ్డుదియు నీ దేశములోను ఉండదు. నీ దినముల లెక్క సంపూర్తిచేసెదను."**

- ని.కాం. 23:22-26

**"వాటి కాలమున ధాన్యపుపనలు ఇల్లు చేరునట్లు పూర్ణవయస్సుగలవాడవై నీవు సమాధికి చేరెదవు"**

- యోబు 5:26

ఈ వాగ్దానం దేవునిని ఆశ్రయించి, ఆయనకే తమ వ్యాజ్యెమును అప్పగించేవారికి మాత్రమే.

**"అయితే నేను దేవుని నాశ్రయించుదును. దేవునికే నా వ్యాజ్యెమును అప్పగించుదును."**

- యోబు 5:8

**"అతడు నాకు మొఱ్ఱపెట్టగా నేనతనికి ఉత్తరమిచ్చెదను శ్రమలో నేనతనికి తోడైయుండెదను అతని విడిపించి అతని గొప్ప చేసెదను దీర్ఘాయువుచేత అతనిని తృప్తిపరచెదను నా రక్షణ అతనికి చూపించెదను."** - కీర్తన 91:15,16

**"నాకు ఆశ్రయ దుర్గమైన యెహోవా యథార్థవంతుడనియు ఆయనయందు ఏ చెడుతనము లేదనియు ప్రసిద్ధి చేయుటకై వారు ముసలితనమందు ఇంక చిగురు పెట్టుచుందురు సారము కలిగి పచ్చగా నుందురు."**

- కీర్తన 91:14,15

దావీదు భక్తుడు దు:ఖముచేత ప్రాణము సొక్కిననాడు యెహోవా సన్నిధిలో పెట్టిన మొఱ్ఱ.

**"నేనీలాగు మనవి చేసితిని - నా దేవా, నా దినముల మధ్యను నన్ను కొనిపోకుము."**

- కీర్తన 102:24

**"నేను అనేకులకు ఒక వింతగా ఉన్నాను అయినను నాకు బలమైన ఆశ్రయము నీవే. నీ కీర్తితోను నీ ప్రభావవర్ణనతోను దినమంతయు నా నోరు నిండియున్నది. వృద్ధాప్యమందు నను విడనాడకుము నా బలము క్షీణించినప్పుడు నన్ను విడువకుము."** - కీర్తన 71:7-9 అని ప్రార్థించాడు. దేవుడు తన అభిషిక్తుల ప్రార్థన ఆలకిస్తాడు. నీవు ఆయనలో ఉంటే, ఆయన హస్తములో చెక్కబడియున్నపుడే ఆయనే నీ ప్రాణమును కాపాడుతాడు. ప్రతి కీడునుండి, రోగమునుండి అపాయమునుండి విడిపిస్తాడు.

**"ఆయన నీ పాదము తొట్రిల్లనియ్యడు నిన్ను కాపాడువాడు కునుకడు. ఇశ్రాయేలును కాపాడువాడు కునుకడు నిద్రపోడు. యెహోవాయే నిన్ను కాపాడువాడు. నీ కుడి ప్రక్కను యెహోవా నీకు నీడగా ఉండును. పగలు ఎండ దెబ్బయైనను నీకు తగులదు. రాత్రి వెన్నెల దెబ్బయైనను నీకును తగులదు. ఏ అపాయమును రాకుండ యెహోవా నిన్ను కాపాడును. ఆయన నీ ప్రాణమును కాపాడును. ఇది మొదలుకొని నిరంతరము నీ రాకపోకలయందు యెహోవా నిన్ను కాపాడును."**

- కీర్తన 121:3-8






Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.